# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## కార్పొరేషన్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి




మెయిన్‌లో

### సమ్మక్క- సారలమ్మ జాతరకు

# పకడ్బందీగా ఏర్పాట్లు



సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** జనవరి 28 నుండి 31వ తేదీవరకు జిల్లాలో నిర్వహించనున్న శ్రీసమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా స త్పతి అధికారులను ఆదేశించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్లో స మ్మక్క జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రదేశాల్లో అధికారులంతా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జాతర ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని, హైమాస్ లైట్ లు భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు జాతర ప్రాంతాల్లో నీటి వసతి కల్పించాలని తెలిపారు. మునిసిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇప్పటికప్పుడు చెత్తాచెదారం సేకరించాలని ఆదేశించారు. తాత్కాలికంగా కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చాలని, జాతర ప్రాంతంలోని మట్టి రోడ్లపై దుమ్ము రాకుండా స్ప్రింకర్ ద్వారా నీటిని చల్లే ఏర్పాట్లు చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ పాల్గొన్నారు.




### జగిత్యాల మండలం బాలపల్లిలో

# దొంగల బీభత్సం

దర్యాప్తు చేస్తున్న జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్ఐ ఉమా సాగర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అర్ధరాత్రి సమయంలో హనుమాన్ టెంపుల్ లో గుర్తు తెలియని దొంగలు గుడి యొక్క తలుపులు పగలగొట్టి హుండీలో గల డబ్బులను, తాళం వేసి ఉన్న మూడు ఇండ్లను దోచుకుపోయిన ఘటన జగిత్యాల రూరల్ మండలం చోటుచేసుకుంది. జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో తాళం వేసి ఉన్న హనుమాన్ టెంపుల్ లో ఎవరో గుర్తు తెలియని దొంగలు గుడి యొక్క తలుపులు పగలగొట్టి హుండీలో గల డబ్బులను దొంగిలించుకుపోయారని అంతే కాకుండా అదే గ్రామంలోని మరొక మూడు తాళం వేసి ఉన్న ఇండ్లలో తాళాలను పగలగొట్టి వారి ఇండ్లలో కూడా దొంగతనం జరిగిందని, బాల పల్లి గ్రామానికి చెందిన గుడి పూజారి అయిన దుమ్మటి శశాంక్ అను వ్యక్తి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ ఉమా సాగర్ సంఘటన స్థలం చేరుకొని, అట్టి నేర స్థలంలో క్లూస్ టీంతో వివరాలు సేకరించి, దర్యాప్తు చేస్తున్నారు అని జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

# ప్రజలతో మమేకమై పని చేయాలి : ఎమ్మెల్యే సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. సోమవారం గంగాధర గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంధర్బంగా సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సర్పంచులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను సర్పంచులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.






# సత్వరమే అర్జీల పరిష్కారం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన మౌనిక వారధి ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న స్టోర్ కీపర్ ఉద్యోగం తనకు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి కి చెందిన బండి దేవమ్మ గృహ జ్యోతి పథకం తమకు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవోకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుంపుల సతీష్ తాను దివ్యాంగుడునని తనకు మూడు చక్రాల వాహనం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన డి. స్వప్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకోగా పిడి హౌజింగ్ రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలతో పాటు సామాజిక సేవ చేసిన వ్యక్తి వెంకటస్వామి

## చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డా॥ మేడిపల్లి సత్యం




**ప్రజాపక్షం/కరీంనగర్:** మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి, మాజీ సి డబ్ల్యూ సి మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నేత స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తోపాటు పలువురు నాయకులతో కలిసి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సాధారణ దళిత కుటుంబంలో పుట్టి కార్యకర్త నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన గడ్డం వెంకటస్వామి శాసనసభ్యునిగా మంత్రిగా కేంద్రమంత్రిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఈ దేశానికి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసిన గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందారని అన్నారు. అనంతరం నగరంలోని సి.ఎస్.ఐ చర్చిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కొరివి అరుణ్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బానోతు శ్రావణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, లింగంపల్లి బాబు, వెన్నం రజిత రెడ్డి, కర్ర రాజశేఖర్,ఆకారపు భాస్కర్ రెడ్డి, వంగల విద్య సాగర్, మంద మహేష్, చింతల కిషన్, సిరికొండ శివప్రసాద్, మాదాసు శ్రీనివాస్, రాచర్ల పద్మ, జొన్నల రమేష్, కుంభాల రాజకుమార్, నాగుల సతీష్, స్వప్నశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నైతికతలకు వెంకటస్వామి జీవితం నిదర్శనం

## జిల్లా ఎస్‌పి మహేష్ బి గి.తే



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సేవ, క్రమశిక్షణ, నైతికతలకు జి. వెంకటస్వామి (కాకా) జీవితం నిదర్శనమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ అన్నారు. జి.వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిథ్యం వహించిన జి. వెంకటస్వామి గారు దళిత, బడుగు,బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. సమాజ సేవకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ రమేష్, ఏ.ఓ పద్మ ,ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ అండ్ రిజిస్ట్రేషన్ మేళా

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఎస్ఎస్ఎస్ఏఐ) లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 23, 2025 నాడు నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార తనిఖీ అధికారులు తెలిపారు. ఈ మేళా కరీంనగర్ లోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో జరుగును. కార్యాలయం అడ్రస్ గవర్నమెంట్ హాస్పిటల్ కాంపౌండ్, మెడికవర్ హాస్పిటల్ స్ట్రీట్, డా॥ సుమన్ హాస్పిటల్ ఎదురుగా, ఉదయం 11:00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు 9404893871, 7032087727 సంప్రదించాలని కోరారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం



**ప్రజాపక్షం/ముత్తారం :** స్వలాభం కోసం కాదు.. సొంత గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ముత్తారం సర్పంచ్ సూదాటి రవీందర్ రావు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లాముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం సర్పంచ్ గా కొత్తగాఎన్నికైన సూదాటి రవీందర్ రావు ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. అభిమానులు బాణా సంచలు కాలుస్తూ సంబరాలు జరుపుకుంటుండడంతో సందడిగా మారాయి.ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ప్రత్యేక అధికారులతో ప్రమాణం స్వీకరించి ప్రత్యేక అధికారుల పాలన నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ 24 గంటల పాటు గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని తమ స్వలాభం కోసం కాకుండా గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

**ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సంధర్బంగా నూతన సర్పంచ్‌గా బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్ వార్డు మెంబర్స్ నూతన గ్రామ పంచాయతీలోకి ప్రవేశించడం జరిగింది. అనంతరం సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి కాంశెట్టి శ్రీకాంత్, ఆకుల రాజేందర్, అబ్బిడిఇ తిరుపతి రెడ్డి, బైరెడ్డి అమ్మిరెడ్డి, కోడం నవీన్, రోహిణి, శ్రావణ్, మొగిలి, రేణుక, అఖిల, ఈశ్వరమ్మ, సురేందర్ రెడ్డి, బీమ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట:**మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయితీలు నూతనంగా ప్రజలచేత ఎన్నిక కాబడ్డ 26 పంచాయితీల సర్పంచులు ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసర్పంచులు ఉపసర్పంచులు, గ్రామ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.మండల కేంద్రంలో ఎనుగందుల నర్సింహులు, బొప్పాపూర్‌లో గీతాంజలి ,గొల్లపల్లిలో కొండరమేష్‌గౌడ్, నారయణపూర్‌లో దొమ్మాటనర్సయ్య, హరిదాస్‌నగర్‌లో చిర్రంనాగరాజు, బండలింగంపల్లిలో బాలరాజునర్సాగౌడ్,పదిరలో బోనాలమణెమ్మ, బుగ్గరాజేశ్వరతండాలో అజ్మీరతిరుపతినాయక్, అక్కపల్లిలో మాదాసుబాబు, రాజన్నపేటలో కల్లూరిబాపు రెడ్డి, వెంకటాపూర్‌లో మేడిశెట్టి భాగ్య,తిమ్మాపూర్‌లో అందెసుభాష్, గుండారంలో ముడావత్‌సరోజ,తో గ్రామ పాలకవర్గంతో అధికారులు ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి అధికారులు ,గ్రామస్థులు హాజరయ్యారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి నూతనంగా గెలిచిన సర్పంచ్ సిలువేరి జ్యోతిలక్ష్మ ణ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనను ఓట్లు వేసి గెలిపించిన గ్రామస్తులకు ఈ ఐదేళ్లపాటు గ్రామాన్ని అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని వారు అన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే మంత్రి శ్రీధర్ బాబు చొరవతో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గానికి పార్టీల కచ్చితంగా అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాక వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**చిగురుమామిడి మండల కేంద్రంలో జీవిఎస్ ఫౌండేషన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సోమవారం దివంగత నేత మాజీ మంత్రి కాక వెంకటస్వామి వర్ధంతి వేడుకలు చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరయ్యారు. కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జీవీఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు మాసం సాయికుమార్, ముఖ్య అతిథులుగా హాజరైన మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాక వెంకటస్వామి పేదల పక్షపాతి అని, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం తపించి ప్రజల అభివృద్ధిని కాంక్షించే వాడని పేర్కొన్నారు. ఆయన మంచి నీ కోరుకునే వాడని చెప్పారు ఇండ్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణ స్థలం కేటాయించారని అలాగే ఇల్లు లేనివారికి ఇల్లు కట్టించారని చెప్పారు చెప్పారు. . ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పన్యాల భూపతిరెడ్డి, మాశం శ్రీలత, బొట్ల కళ్యాణ్, రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కూల్చిన స్థలంలోనే దుకాణం నిర్మించి ఇవ్వాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆకుల మల్లేష్ షాపు కుల్చిన స్థలంలోనే దుకణం నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్దానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష చేస్తున్న ఆకుల మల్లేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు. అనంతరం బీ.ఆర్.ఎస్ శ్రేణులతోకలసి గోదావరిఖని ప్రధాన చౌరస్తలో ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కోనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు. అభివృద్ధి పేరిట కమీషన్ల కోసమే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేత చేస్తున్నరన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసిలక్ష్మి నగర్ ఓల్డ్ ఆశోక్ టాకీస్ స్దానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కారణంగా రోడ్డున పడ్డ లలిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని వెల్లడించారు. ఆకుల లలిత న్యాయం కోసం చేస్తున్న పోరాటం ఈ ప్రాంతంలో చాలా కుటుంబాలకు జరిగిన అన్యాయానికి ప్రతినిధిగా పోరాటం చేస్తుందని ఇందుకు అందరూ సహకరించి కూల్చి వెతల కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాలు లలితకు మద్దతుగా నిలిచి పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌశిక హరి ,గోపు అయులయ్య యాదవ్, కౌశిక ,లత , పాముకుంట్ల భాస్కర్ ,కుమ్మరి శ్రీనివాస్,కల్వచర్ల కృష్ణ, వేణి, జనగామ కవిత, సరోజిని ,బాదే అంజలి, బోడ్డుపల్లి శ్రీనివాస్ ,బుర్రి వెంకటేష్, నారాయణ,దాసు మారుతి, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్ ,దొమ్మెటీ వాసు, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్ , కొడి రామకృష్ణ ,చింటూ , కిరన్ జీ, యాసర్ల తిమాతి, కర్రీ ఓదేలు, గుంపుల లక్ష్మి ,గుర్రం పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల నిర్మూలనకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్** :మాధకద్రవ్యాల వాడకం నిర్మూలించేందుకు జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ము మ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గాలు

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** గ్రామ పంచాయతీ పాలన బాధ్యతల నుంచి స్పెషల్ ఆఫీసర్లు తప్పుకున్నారు. ఈ స్థానంలో స్థానిక సంస్థల్లో ఇటీవల విజయం సాధించిన పంచాయితీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. సోమవారం జగిత్యాల అర్బన్ రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీలల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. 2024 జనవరి 30వ తేదీన నాటి పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల బాధ్యతను అప్పగించింది. దీంతో 2 ఫిబ్రవరి 2024 న గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా ఆయా శాఖలకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు. దాదాపు రెండేళ్ల పాటు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎట్టకేలకు సోమవారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తమ అనుచర గణం, గ్రామ ప్రజలు, మండల, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. పలువురు సర్పంచ్ పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం మల్లేశం హాజరై నూతన పాలకవర్గాలు సర్పంచ్ శీలం సురేందర్, ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులకు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జగిత్యాల మండలంలోని చల్ గల్, లక్మిపూర్, నరిసింగాపూర్ గ్రామాల్లో జరిగిన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాలలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన పంచాయతీ పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ధరూర్ గ్రామంలో సర్పంచ్ శీలం సురేందర్ బాధ్యతల స్వీకరణ : ధరూర్ గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన శీలం సురేందర్ మాట్లాడుతూ ధరూర్ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తామని,అర్హతకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తానని ధరూర్ గ్రామ సర్పంచ్ శీలం సురేందర్ తెలిపారు. చల్ గల్ గ్రామ సర్పంచ్ గా జున్ను రాజేందర్ బాధ్యతల స్వీకరణ : చల్ గల్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన జున్ను రాజేందర్ మాట్లాడుతూ చెల్ గల్ గ్రామ ప్రజలకు ఎల్లవేళ్లల అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చల్ గల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ తెలిపారు.

## పెంబట్ల గ్రామసర్పంచ్‌గా కోలపాక రాధ రాజు



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ పంచాయితీ ఆవరణలో నూతన సర్పంచ్, పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌గా కోలపాక రాధ రాజు, ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, తేలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం చిరంజీవి, మంగళపల్లి లచ్చం, తోట మల్లయ్య, పత్రి లక్ష్మి, బొడ్డుపల్లి రాజేష్, పత్తి గంగు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గాజెంగి నందయ్య, మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్‌లు గురునాథం మల్లారెడ్డి, తేలు ఆశన్న, మాజీ ఉప సర్పంచ్ బొమ్మకంటి అశోక్, మాజీ డైరెక్టర్ రాజేందర్ యాదవ్, నాయకులు తేలు రాజు, దొంగ రాజేందర్, బొమ్మకంటి ప్రమోద్, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తా

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. కాగా మల్లాపూర్ సర్పంచ్ గా చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్ గా తోట శ్రీనివాస్, నడి కూడా సర్పంచ్ గా తూర్పు సమత, ముత్యంపేట సర్పంచ్ గా తేలు నరేష్, పాతదామరాజపల్లి సర్పంచ్గా రోండ్ల రాజేశ్వరి రాజ రెడ్డి , మొగిలిపేట సర్పంచ్ గా గోల్కొండ కళా రమేష్ లతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్న ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

## మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా క్రీడల అధికారి సురేష్ , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాలకవర్గం.. పల్లెల్లో పండగ వాతావరణం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరడంతో పల్లెలన్నీ పండగ కళను సంతరించుకున్నాయి. సుమారు రెండు సంవత్సరాల అనంతరం పంచాయతీ పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించడంతో గ్రామాల్లో సోమవారం నుంచి స్థానిక ప్రజాపాలన తిరిగి ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా ఉన్న 17 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, వార్డు సభ్యులుగా గెలుపొందిన మొత్తం 456 మంది ప్రజాప్రతినిధులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన తొలి పాలకవర్గ సర్వసభ్య సమావేశాల్లో పాల్గొని అభివృద్ధి కార్యాచరణపై చర్చించారు. ఈ ఏడాది డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికల అనంతరం కొత్త పాలకులు అధికారంలోకి వచ్చారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై కొత్త పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త పాలకవర్గాల ఆరంభంతో గ్రామాల్లో అభివృద్ధి ఆశలు చిగురించగా, ప్రజల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.

## ఘనంగా నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్ల చేత సోమవారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బద్దం గోపి ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, వార్డ్ మెంబర్ల చేత గ్రామస్తులు, ఆయా కుల సంఘాల మధ్యన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించగ ఆయా మత పెద్దలు నూతన సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, వార్డు మెంబర్ల కోసం ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల సభ్యులు, అధికారులు, అంగనవాడిటీచర్లు, ఆశా కార్యకర్తలు,,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఇడి టీవి వితరణ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని అల్మాస్ పూర్ గ్రామ రెండో అంగన్వాడీ సెంటర్‌కు కొంపల్లి జాన్ 11వేల విలువల గల బిపిఎల్ ఎల్ఈడీ టీవిని సోమవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల ఆక్టివిటీస్ స్క్రీన్ ద్వారా చూపడం వలన పిల్లలు త్వరగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నా రు. పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు జాన్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉచ్చిడి కిరణ్మయి, బైకవేని వాణి తదితరులు ఉన్నారు.

## మీ డబ్బు.. మీ హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు ఇచ్చారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు.. మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. . బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, యూబీఐ లీడ్ బ్యాంక్ ఏజీఎం రాధాకృష్ణ, ఎస్బీఐ ఏజీఎం వెంకటేష్, ఎల్ఐ సీ ఏఏఓ వరలక్ష్మి, ప్రోగ్రామ్ కన్వీనర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నూతన పాలక వర్గాల ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో 19 గ్రామ పంచాయతీ లలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్,ముత్యంపేట దారం ఆదిరెడ్డి,గుడిపేట ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి,రాంపూర్ సంధ్య తిరుపతి రెడ్డి,రామన్న పేట మౌర్య,నూక పెల్లి శ్రీనివాస్,పోతారం గోధా దేవి,రాజారాం విజయ్ కుమార్,మద్దుట్ల తిరుపతి,గొర్రె గోండం అంజలి, సర్వపూర్ హన్మంతు, బల్వంత పూర్ అరుణ మ్యాడమ్ పెల్లి అంజయ్య, మానాల, పాప రావులు ప్రమాణ స్వీకారం చేశారు. ముత్యం పేట,నూక పెల్లి సర్పంచుల ను స్థానిక ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం దారం ఆదిరెడ్డి, శ్రీనివాసుల ను ఘనంగా సన్మానించారు. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని నూతన సర్పంచుల కు శాలువాలు,పూల మాలలతో సత్కరించారు.

## ఇబ్రహీంపట్నం సొసైటీ ప్రత్యేక అధికారిగా నిజాముద్దీన్



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జ్ ప్రత్యేక అధికారిగా యమ్. డి నిజాముద్దీన్ సోమవారం సొసైటీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇటీవలే ప్రభుత్వము సొసైటీ చైర్మన్ ల వ్యవస్థను రద్దు చేసింది. దీంతో సీనియర్ ఇన్స్పెక్టర్ గా ఉన్న నిజాముద్దీన్ పర్సనల్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. కాగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నిజాముద్దీన్ ను విండో సీఈవో మంత్రి సతీష్ శాలువతో ఘనంగా సత్కరించి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం రోజునపెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు లోని క్రిస్టియన్స్ స్మశాన వాటిక ప్రహరీ గోడ మరియు మురికి కాలువ నిర్మాణం కోసం 52 లక్షల రూపాయల నిధులతో మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక నాయకులతో శంకుస్థాపన చేసిన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ 27, 28వ వార్డులల్లో రూ. 93.51/ లక్షల రూపాయలతో శ్రీనిక హాస్పిటల్ నుండి సుభాష్ నగర్ చౌరస్తా వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు సిసి డ్రైన్ నిర్మాణం, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పరిశీలన చేసి పెద్దపల్లి పట్టణంలోని ఆర్డీఓ ఆఫీస్ వద్ద రూ.2.95 కోట్లతో 1700 కెఎల్ సామర్థం గల ఆర్‌సిసి ఇఎల్ఎస్ఆర్ నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ల వద్ద రూ.103.00 లక్షలతో 500 కెఎల్ సామర్థ్యం గల ఆర్‌సిసి ఇఎల్ఎస్ఆర్ నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్దె ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే సోమవారం రోజున రంగంపల్లి లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు రూ.52 లక్షల నిధులతో ప్రహరీ గోడ అలాగే మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేసుకోవడం జరిగిందని చీకురాయి రోడ్ వేడెల్పు, సెంట్రల్ లైటింగ్ తో ఆధునికరించడం తెనుగువాడ పెద్దమ్మ నగర్ నుండి పెద్ద కాలువ వరకు మరియు అవుసుల బావి నుండి చందపల్లి వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావస్తున్నాయి అని సంక్రాతి వరకు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకీ తీసుకరావడనికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పట్టణంలోని కూరగాయల మార్కెట్ రానున్న అతి కొద్ది రోజుల్లో ప్రభుత్వ అనుమతులు రాగానే మార్కెట్ పనులు కూడా మొదలు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో తన వంతు కృషి చేస్తాను

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం డలం బీరసాని గ్రామ పంచాయితీ పాలకవర్గం సోమవారం బాధ్యత స్వీకరించాగా బీరుసాని 7వ వార్డు సభ్యురాలుగా ధ్యావనపెల్లి సంధ్యారాణి మధు బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ బీరుసాని గ్రామ వార్డు సభ్యులుగా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ వార్డు అభివృద్ధికి, ప్రజలకు అనునిత్యం కృషి చేస్తానని బీరుసాని 7వ వార్డు సభ్యులుగా ధ్యావనపెల్లి సంధ్యారాణి మధు తెలిపారు.

## గీత విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం



**ప్రజాపక్షం/చొప్పదండి :**జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొనీ మండల కేంద్రంలోని గీతా విద్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు గణిత సంబంధిత చార్ట్‌లతో, వివిధ రకాల మోడల్స్ తో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.లింగారావు మాట్లాడుతూ, విద్యార్థులు గణితంలో మేలుకోలు నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారదర్శకమైన పాలనను అందిస్తాం





**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని అన్ని గ్రామాల్లో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారులు నూతన పాలకులచే ప్రమాణ స్వీకారం చదివించగా, వారు పదవి బాధ్యతలు చేపట్టారు. గ్రామాల్లో పారదర్శకమైన పాలనను అందిస్తామని, అన్నివిధాల సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తామని నూతన సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను పలువురు శాలువాలతో సన్మానించి అభినందించారు. అంతర్గాం మండలంలో టిటిఎస్ అంతర్గాం అంబోతు రవికుమార్ నాయక్, పెద్దంపేట అముల శ్రీనివాస్, గోయల్‌వాడ కొలిపాక చంద్రారెడ్డి, ఎగ్లాస్‌పూర్ జూపాక మమత, సోమనపల్లి గుంట బాపు, ఇస్సంపేట దారవేని సాయికుమార్, మద్దిర్యాల ముక్కెర రాజమౌళి, బ్రహ్మణపల్లి గద్దల విమల, కుందనపల్లి అర్కుటి కొమురయ్య యాదవ్, పొట్యాల జాడి లోకేష్, ఆకెనపల్లి గాదె స్రవంతి, ఎల్లంపల్లి అరుముల్ల మాధవి, రాయదండి సాదుల స్వప్న, విలేజి అంతర్గాం దారవేణి జ్యోతి, మూర్మూర్ మగ్గిడి స్వరూపలు సర్పంచులుగా ప్రమాణం చేశారు. అదేవిధంగా పాలకుర్తి మండలంలో బసంత్‌నగర్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్, ఎల్కలపల్లి ఎరుకల అంజయ్య, గుంటూరుపల్లి ఎర్రం హరినాథ్‌రెడ్డి, బామ్లానాయక్‌తండా ఇస్లావత్ అఖిల, రాణాపూర్ ఇటుకల స్రవంతి, కన్నాల మల్క రామస్వామి, ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్ సూర రమ, కొత్తపల్లి తోట స్వప్న, పాలకుర్తి పెద్దపెల్లి తిరుమల, ఈసాల తక్కళ్లపల్లి బండి శ్రీనివాస్‌గౌడ్, రామారావుపల్లి అన్నం లక్ష్మి , పుట్నూర్ తోట ప్రశాంత్, గుడిపల్లి కాసర్ల శ్రీసుధ, జయ్యారం కాసర్ల కిరణ్, కుక్కలగూడూర్ మేడం దేవమ్మ, వేంనూర్ కోల లతలు సర్పంచులుగా ప్రమాణం చేశారు.

## విధుల్లో పారదర్శకత పాటించాలి





**ప్రజాపక్షం/గోదావరిఖని :** పోలీసు సిబ్బంది విధుల్లో పారదర్శకత పాటించాలని, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రామగుండం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్‌లను వాటి రికార్డులను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసుల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్విస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఏలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను ఎస్.ఐ. సంధ్యారాణిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సమస్యల గురించి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదుల విషయంలో తక్షణం స్పందించి విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూడాలన్నారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండం సిఐ ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నారు.

## పంచాయతీ నూతన పాలకవర్గాలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో నూతన పాలక వర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ఆక్సాయపల్లి సర్పంచ్‌గా ఏదుల మహేష్ ఉపసర్పంచ్‌గా తట్ల అంజన్న, ఆరేపల్లి సర్పంచ్ గా గుగ్గిల మధుకర్, ఉపసర్పంచ్ జాడి రవి, బోధర నక్కల చెరువు గూడెం సర్పంచ్‌గా గోపు రాజన్న, ఉప సర్పంచిగా బద్ది మూటన్న,బుద్దేష్ పల్లె సర్పంచ్ గా రేణు బుచ్చవ్వ ఓదేలు, ఉప సర్పంచ్‌గా జాడి రాజేష్, బూరుగుపల్లి సర్పంచ్‌గా గుర్రం రేఖ కొమురయ్య ఉపసర్పంచ్ గా ఆవునూరి సత్తయ్య, దమ్మన్నపేట సర్పంచ్‌గా దండవేని సత్తవ్వ గంగ మల్లయ్య, ఉప సర్పంచ్ గా ముత్యాల గంగాధర్, దోనూర్ సర్పంచ్‌గా దాసరి పురుషోత్తం, ఉప సర్పంచ్‌గా చిరుత ప్రభాకర్, దొంతపూర్ సర్పంచ్‌గా సుద్దాల స్వరూప లక్ష్మ ణ్, ఉప సర్పంచ్‌గా రాచకొండ సత్యం, దుబ్బలగూడెం సర్పంచ్‌గా దత్తూరి రమ ఉప సర్పంచ్‌గా మరినేని సురేష్, గాదెపల్లి సర్పంచ్‌గా అల్వట్ల సురేష్ ఉప సర్పంచ్‌గా ఆకుల భూషణ్, గోవిందపల్లి సర్పంచ్‌గా రాజారపు లలిత ఉపసర్పంచ్ గా కోలా రాయమల్లు, జైన సర్పంచ్‌గా గడ్డి లక్ష్మి రాజం, ఉప సర్పంచ్‌గా మొగిలి సాయికుమార్, కమలాపూర్ సర్పంచ్ గా కుమ్మరి తిరుపతి,కోసునూర్ పల్లె సర్పంచ్ గా ఎన్నం రమాదేవి ఉప సర్పంచ్ గా ముడిమడుగు శంకర్, మగ్గిడి ఏడపల్లి సర్పంచ్‌గా పత్తిలత ప్రభాకర్, ఉప సర్పంచ్‌గా సోమయ్య, నాగారం సర్పంచ్‌గా చిలుముల లక్ష్మ ణ్, ఉప సర్పంచ్‌గా మాడిశెట్టి సందీప్ కుమార్, నరసయ్య పల్లి సర్పంచ్‌గా పోతంశెట్టి నరసయ్య,ఉపసర్పంచ్‌గా లసట్టి సుజాత, నేరెళ్ల సర్పంచ్‌గా కాసారపు బాలగౌడ్, ఉప సర్పంచ్‌గా కాసారపు కొమురయ్య, పెద్ద నక్కల సర్పంచ్ గా నల్లమల్లవ్వ, ఉప సర్పంచ్‌గా బాదినేని వెంకటేష్, రాజారం సర్పంచ్‌గా జెల్ల బుచ్చన్న ఆయా గ్రామాల వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

## శాతవాహనలో గణిత శాస్త్ర దినోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్:** శాతవాహన విశ్వవిద్యాలయం, సైన్స్ కళాశాలలోని మ్యాథమెటిక్స్ విభాగంలో జాతీయ గణిత దినోత్సవాన్ని విభాగ అధిపతి డాక్టర్ కే ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు గణితం పట్ల అవగాహన పెంచాకోవాలని, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్రానికి చేసిన కృషిని కొనియాడారు. ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే రాయల్ సొసైటీ ఆఫ్ మ్యాథమెటిక్స్ లండన్ లో సభ్యుడై, గణిత శాస్త్రంలోని సూక్ష్మమైన, ఇన్ఫినిటీ కి సంబంధించిన సూత్రాలను కనుగొనడంలో రామానుజన్ చేసినటువంటి పరిశోధన ఎంతో అమూల్యమైనదని ఈయన గణితములో చూపినటువంటి ప్రతిభ ప్రపంచ ప్రసిద్ధి చెందినదని విద్యార్థులు ఈయనపై పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలు నెలకొల్పాలని తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు డా।। ఏ.రవి కుమార్, జే.పరశురాం, కే.అనూష, అధ్యాపకులు డా।। జోసఫ్ రాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి





**ప్రజాపక్షం/గోదావరిఖని :** గెలుపు, ఓటములకు సంబంధం లేకుండా, పార్టీలు, నాయకులు, వర్గాలకు అతీతంగా ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డుసభ్యులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కోరారు. సోమవారం అంతర్గాం మండలంలోని గోయల్‌వాడ, విలేజి అంతర్గాం, టిటిఎస్ అంతర్గాం, మూర్మూర్, ఎల్లంప ల్లి, బ్రహ్మణపల్లి, ఆకెనపల్లి, సోమనపల్లి గ్రామాల్లో జరిగిన నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల మహేష్, పూదరి సత్తయ్యగౌడ్, సింగం కిరణ్‌గౌడ్, గీట్ల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోయల్‌వాడ జాతర కమిటీ చైర్మన్‌గా శంకర్‌రెడ్డి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గోయల్‌వాడ సమ్మక్క, సారాలమ్మ జాతర కమిటి ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గీట్ల శంకర్‌రెడ్డి నియామకం అయ్యారు. కమిటి సభ్యులు శంకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 24న ఉదయం 1130 గంటలకు గోయల్‌వాడలోని శ్రీకోదండ రామాలయం అవరణలో దుకాణాల ఏర్పాటుకు సంబంధించి టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు జాతర కమిటి ఛైర్మన్ శంకర్‌రెడ్డి, కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటల్లో పాల్గొనాలని వారు కోరారు.

## సర్పంచ్‌లు ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తమ తమ గ్రామాల్లో సోమవారం అధికారికంగా ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేశారు. గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ప్రజల సేవకు అంకితమై గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కాగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్లకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు.

## కౌటాల మండలంలో నూతన పాలకవర్గం

**ప్రజాపక్షం / కౌటాల :**కౌటాల మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సుమారు రెండేళ్ల విరామం తర్వాత గ్రామపంచాయతీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడడంతో గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది. ఆయా గ్రామాల్లో నియమించిన ప్రత్యేక అధికారులు నూతన ప్రజాప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించి అధికారికంగా బాధ్యతలను అప్పగించారు. గత పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత సుమారు 22 నెలల పాటు పాలకవర్గాలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. ఇప్పుడు కొత్త పాలకవర్గాల రాకతో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా నూతన సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు.

## నుడా నిధులతో మురికి కాలువ సమస్య పరిష్కారం

**ప్రజాపక్షం/నిజామాబాద్:**జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని మురికి కాలువ సమస్యకు పరిష్కారం చూపామని డివిజన్ అధ్యక్షులు వైశాక్షి సంతోష్ తెలిపారు. సోమవారం 21వ డివిజన్ ఎల్లమ్మగుట్టలోని మురికి కాలువ సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి మురికినీరు రోడ్లపైకి వస్తుందని వైశాక్షి సంతోష్ చొరవతో పని ప్రారంభించినట్లు తెలిపారు. స్పందించి నుడా నిధులతో పనులు ప్రారంభించామని ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## స్నేహ సొసైటీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ప్రేమ, శాంతి, కరుణ, జాలి, దయ, మరొకరికి సాయం చేయడం, సోదరభావాన్ని పెంపొందించడంతో యేసుక్రీస్తును దేవుని కుమారునిగా ప్రార్థించడంజరుగుతుందని జిల్లా సంక్షేమాధికారినితో పాటు పాస్టర్ రెవ. ఆరోన్, వక్తలు కొనియాడారు. ప్రేమ,శాంతి, సోదరభావాన్నిబోధిస్తుందన్నారు. కార్యక్రమంలో సిద్ధయ్య, జ్యోతి, రాజేశ్వరి, రసూల్ బి, ఆ రోన్, వీరేశంగుప్తా, బాబాగౌడ్, ప్రసన్నకుమార్,ప్రణయ్‌కుమార్,జైపాల్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారాలు

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ డివిజన్ పరిధిలోని గ్రామ గ్రామ పంచాయతీలలో సోమవారం నూతన గ్రామ సర్పంచులు కొలువుదీరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారాలు చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామాల ఇన్‌ఛార్జి అధికారులు ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఈ సందర్భంగా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సిఐ, ఎస్ఐలపై దాడికి పాల్పడిన ఒకరిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**వాహనాల తనిఖీలో భాగంగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐపై దాడికి పాల్పడిన వ్యక్తిపై 3వ టౌన్ పోలీస్ కేసు నమోదు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ రోడ్డుప్రాంతానికి చెందిన పిట్ల సాయిలు ట్రాఫిక్ పోలీసులపై ఆదివారం సాయంత్రం విచక్షణారహితంగా దాడి జరిపారు. అనంతరంపోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని చితకబాది సంబంధిత 3వ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు 3వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పిట్ల సాయిలుపై కేసు నమోదు చేశారు. పోలీసు విధులకు ఆటంకం కల్పిస్తూ సిఐను తోసేసినట్లు కేసు నమోదు చేసినట్లు 3వ టౌన్ పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ సిఐ ప్రసాద్‌ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ సంఘటనచోటు చేసుకుంది. మాలాంటి వాళ్లం తాగడంతోనే మీకు జీతాలు వస్తున్నాయని మాట్లాడటం గమనార్హం. అనంతరం ఆ వ్యక్తిని విచారించగా తాను గత రెండు నెలలుగా మద్యం మానేసి ఒకేసారి తాగడంతోనే మైకంలో ఏం చేశానో తెలియలేదని చెప్పినట్లు తెలుస్తోంది.

## మండలంలో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు




**ప్రజాపక్షం / కేరమేరి:**కేరమేరి మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. కేరమేరి సర్పంచ్‌గా పెందోర్ ఆనంద్ రావు, ఇందాపూర్ సర్పంచ్‌గా దుర్గం భూచ్చన్న, కేళి బి సర్పంచ్‌గా చోలే నాగనాథ్, సావర్ ఖేడ సర్పంచ్‌గా కొవుడే తులసిరామ్, అనార్పల్లి సర్పంచ్‌గా జాటోత్ సరదా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని ఝర్రి, మోడీ, దేవాపూర్, కరెంజీవాడ, తుమ్మగూడ, సంగ్వి, సూర్ధపూర్, గొయగావ్, జూడేగాట్, బాబేజార్రి, కొఠారి, అంతపూర్, పరందోలి, సాకాడ, కేస్లాగూడ, ధానోరా తదితర గ్రామాల్లోనూ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలా గ్రామ సర్పంచ్‌గా ప్రమాణం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**రెంజల్ మండల పరిధిలోని నీలా గ్రామంలో నూతన పాలకవర్గం అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించింది. గ్రామాభివృదధి ధ్యేయంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచిగా క్యాతం యోగేష్, ఉప సర్పంచిగా సుభద్ర, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి క్యాతం యోగేష్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరినీ కలుపుకొని నీలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, ఎన్నికల ఇన్‌ఛార్జి శ్రీధర్ పాల్గొన్నారు.

**హనుమాన్ వ్యాయామశాల ప్రారంభం...**

ప్రమాణ స్వీకారం అనంతరం ఎంపీ నిధులతో నూతనంగా మంజూరైన హనుమాన్ వ్యాయామశాలను సర్పంచి క్యాతం యోగేష్, ఉప సర్పంచి సుభద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. యువత శారీరక దృఢత్వం కోసం క్రీడల పట్ల ఆసక్తి పెంచడం కోసం ఈ వ్యాయామశాల ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తూ బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో ప్రజాపాలన కొత్త పుంతలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన కొత్త పుంతలు తొక్కనుంది. సోమవారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామల్లో ఎన్నికైన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు ఎన్నికైన ప్రతినిధులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తామని నూతన సర్పంచులు ఈ సందర్భంగా ప్రమాణం చేశారు.గ్రామస్తులు నూతన పాలకవర్గ సభ్యులకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. జాన్కంపేట్ సర్పంచిగా ఎస్.అనురాధ, ఉప సర్పంచిగా నీలం క్రిష్ణ, ఎడపల్లి సర్పంచిగా కందగట్ల రాంచందర్, ఉప సర్పంచిగా గంగాధర్, అంబం సర్పంచిగా గోపరి స్రవంతి, ఉప సర్పంచిగా కాకయ్య, ఏఆర్పి క్యాంప్ సర్పంచిగా వినోద్, ఉప సర్పంచిగా శేక్ బాబా, దుబ్బతండా సర్పంచిగా మంగ్యానాయక్, ఉప సర్పంచిగా లకావత్ ప్రేమ్‌దాస్, వడ్డేపల్లి సర్పంచిగా కె.సత్యం, ఉప సర్పంచిగా సీమాబేగం, ధర్మారం సర్పంచిగా సుండు కిషన్, ఉప సర్పంచిగా పి.దినేష్ కుమార్, ఎంఎస్సి ఫారం సర్పంచిగా నోముల జయశ్రీ, ఉప సర్పంచిగా బషీర్, జైతాపూర్ గ్రామ సర్పంచిగా నాగుల రాజు గౌడ్, ఉప సర్పంచిగా భార్గవ్, ఠానాకలాన్ సర్పంచిగా అలేఖ్య, ఉప సర్పంచిగా చింతల రవి, పోచారం సర్పంచిగా నీరడి జ్యోతి, ఉప సర్పంచిగా జక్కు రజితా, బాపునగర్ సర్పంచిగా నగునూరి అనురాధ, ఉప సర్పంచిగా కొడావత్ జమున, జంలం సర్పంచిగా డి.శ్రీనివాస్, ఉప సర్పంచిగా భరత్, నెహ్రూ నగర్ సర్పంచిగా ముస్కాన్, ఉప సర్పంచిగా ఇమ్రాన్, మంగల్‌పహాడ్ సర్పంచిగా చేపూరి వీణ, ఉప సర్పంచిగా బాబన్న, కుర్నాపల్లి సర్పంచిగా పరిగె సాయిలు, ఉప సర్పంచిగా రామస్వామి, బ్రహ్మణపల్లి సర్పంచిగా హన్మంతు, ఉప సర్పంచిగా నందాకి శేఖర్‌లు బాధ్యతలు చేపట్టారు. గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీలకతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఈ సందర్భంగా పలువురు సర్పంచులు తెలిపారు.

## యాసంగి పంటకు నీటి విడుదల

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**యాసంగి పంటకు కావల్సిన అన్నింటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి కాకతీయ, లక్ష్మీ కాలువల ద్వారా మంగళవారం నీటిని విడుదల చేయనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ జగదీశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. నీటి విడుదల కోసం 3న హైదరాబాద్‌లో నిర్వహించిన స్టేట్ కమిటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్ రాష్ట్రస్థాయి అధికారులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ఇట్టి నీటిని రైతులందరూ యాసంగి పంట సాగు కోసం వాడుకోవాలని సూచించారు. నీటి విడుదల వారాబంధి పద్ధతిలో కొనసాగుతుందని తెలిపారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**మండలంలోని గూపన్‌పల్లి గ్రామ పరిధిలోని జెడ్‌పిహెచ్‌ఎస్‌లో సుప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు గణితం బోధిస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గౌరవనీయులు జయసాగర్, అంజయ్య, జ్యోత్స్నలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల దేవి మాట్లాడుతూ గణితశాస్త్రం మనకు మంచి సమయసారని,అలాగే క్రమశిక్షణను అందిస్తుందని ప్రతి ఒక్కరూ గణిత శాస్త్ర మెలకువలను నేర్చుకుని జీవితంలో ఉన్నత స్థనంలో స్థిరపడాలన్నారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు జయసాగర్, అంజయ్య మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవితం ఆదర్శనీయమైనదని గణితం లేని జీవితం వెనుకబడి ఉంటుందని విద్యార్థులు గణితాన్ని చక్కగా నేర్చుకుని ఉన్నతంగా స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, శ్రీరాంలక్ష్మణ్, అంజయ్య, పంచశీల, ట్రేనింగ్ టీచర్స్ మాధురి, జ్యోత్స్న, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## దేశ గొప్ప గణితజ్ఞుడు శ్రీనివాస రామానుజన్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**దేశ గొప్ప గణితజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ అని కాకతీయ విద్యాసంస్థల చైర్‌పర్సన్ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం జయంతిని పురస్కరించుకుని కాకతీయ విద్యాసంస్థల ప్రథమ డైరెక్టర్ అయిన మండవ సుబ్బారావు స్మారకంగా కాకతీయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా అకాడమిక్ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవంలో భాగంగా విద్యార్థుల మేధస్సు నైపుణ్యాలను పెంపొందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నోత్తరాల వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయటానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని దానికి కృషి చేస్తున్న లెక్చరర్లు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, పాధ్యాయులు,విద్యార్థులుపాల్గొనిఉత్సాహంగాతమప్రతిభనుప్రదర్శించారు

## ధర్పల్లి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం వెంటనే పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/నిజామాబాద్:**సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం వెంటనే పనులకు శ్రీకారం చుట్టారు ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్. 2వ విడదలో సర్పంచ్‌గా గెలిచి సోమవారం ప్రమాణ స్వీకారం చేయగానే అభివృద్ధి పనులను చేపట్టారు. గోసంగి కాలనీలో గుడికి వంట షెడ్డు, ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద 25 లక్షల సీసీ రోడ్డు పనులకు, ఎన్టీఆర్ కాలనీలోజెసిబిద్వారా రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. గెలిచిన వెంటనే పనులు ప్రారంభించటంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారోత్సవం

**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. నందిపేట్, అయిలాపూర్ గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ప్రతిజ్ఞ చేయించి ప్రమాణ స్వీకారం చేయించారు. అన్ని గ్రామాలలో ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.

## గణితం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని అర్బన్‌కెజిబివిని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించినారు.రామానుజన్ జన్మదినం సందర్భంగా నిర్వహించు జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను తిలకించారు.విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, గణిత అభివృద్ధి వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.ప్రదర్శనను తిలకించి,విద్యార్థులను ప్రశ్నించి వారి గణితాభివృద్ధిని పరీక్షించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవం: ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**ప్రజాపక్షం/మందమర్రి:**సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియా పరిధిలో విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఇద్దరు అధికారులు, ఇద్దరు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంస్థ అభివృద్ధికి గర్వకారణంగా నిలిచేలా సేవలు అందిస్తున్న వీరి కృషి ప్రశంసనీయమని, ఇతర ఉద్యోగులకు ఇది స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ అధికారులుగా కేకే ఓసిపి అండర్ మేనేజర్ మామిడి కుమారస్వామి, ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపూర్ మెడికల్ సూపరింటెండెంట్ పి. రాజకుమార్ ఎంపికయ్యారు. అలాగే ఉత్తమ ఉద్యోగులుగా కేకే ఓసిపి ఈపీ ఆపరేటర్ బుడెగ వేణుగోపాల్, కేకే5 గని కోల్ కట్టర్ బొల్లపెల్లి శ్రీనివాస్ నిలిచారు. ఎంపికైన ప్రతిభావంతులను ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సన్మానించనున్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ప్రజాపక్షం / కౌటాల:**మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను జాతీయ గణిత దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారి పవిత్ర ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు గణిత శాస్త్రంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంటాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

### ప్రజాల సమ్మకాన్ని నిలబెట్టుకుంటా..
### కుంటాల సర్పంచ్ జక్కుల గజేందర్..



**ప్రజాపక్షం/కుంటాల:**కుంటాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జక్కుల గజేంధర్ అన్నారు.సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గం కొలుపుదీరింది.సర్పంచ్ గా జక్కుల గజేంధర్,ఉపసర్పంచ్ గా పరికిపండ వెంకటరమణ,మిగతా వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల గజేంధర్ మాట్లాడుతూ,గ్రామంలో త్రాగునీరు,విద్యుత్ దీపాలు,పారిశుద్ధ్య నివారణ,మురికి కాలువల నిర్మాణం,పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడతానని పేర్కొన్నారు.12వార్డులలో వార్డు సభ్యుల సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించారని,ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు.కుంటాల గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**గ్రామాల్లో కొలువుదిరిన పంచాయతీ పాలకవర్గాలు..**

కుంటాల మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో సోమవారం నూతన పాలకవర్గాలు కొలువుదిరాయి.సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు చేత పదవి ప్రమాన స్వీకారం అధికారులు చేయించారు.తహసిల్దార్ కమల్ సింగ్,ఎంపిడిఒ అల్లాడి వనజ,మాజీ ఫ్యాక్స్ చైర్మన్లు సట్ల గజ్జరాం,జుట్టు లక్ష్మ ణ్,మాజీ జడ్పిటిసి ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపిపి అరుణ రమణ రావు,బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా మున్సిపల్ కార్మికులు 4 రోజుల నుంచి ధర్నా చేస్తున్న సందర్భంగా మున్సిపాల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి,రాష్ట్ర కమిటీ సభ్యులు దర్శనాల నాగేష్,నిర్మల్ జిల్లా సిఐటియూ కార్యదర్శి బొమ్మెన.సురేష్ మెడికల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.నవీన్ కుమార్,కార్మికులకు మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బొమ్మెనసురేష్,మాట్లాడుతూ కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి.జీవో నెంబర్ 60 ప్రకారము,16,600 కార్మికులకు ఇవ్వాలి,2023 రాష్ట్రవ్యాప్తంగా 30 శాతం పిఆర్సి ఇంప్లిమెంట్ చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు బైంసా మున్సిపాలిటీలో 10540 అమలు చేస్తున్నారు.ఒక నెలకు 6000 రూపాయల నుంచి సంవత్సరానికి 72 వేల రూపాయలు కార్మికుడు నష్టపోతున్నాడు.150 మంది కార్మికులకు 3 కోట్ల 24 లక్షల 3 సంవత్సరాల్లో నష్టపోయారు.కార్మికుల కొట్టగొట్టే పని మున్సిపాలిటీ అధికారులు జిల్లా కలెక్టర్ చేయడం జరుగుతుంది.రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరం నుంచి 30 శాతం పిఆర్సి పెంచడం జరిగింది.కానీ బైంసా మున్సిపాలిటీలో దీన్ని అమలు చేయకపోవడమా,లేదా పక్కదారి పట్టియడమనేది ప్రశ్నార్థకంగా మారింది.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్.కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్,మున్సిపాల్ అధికార యంత్రాంగం కార్మికులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.కార్మికులను సిఐటియు లోకి ఆహ్వానించడం జరిగింది.ఇందుకు కార్మికులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గఫూర్,ఇమ్రాన్,ఆరిఫ్,విజయ్,సలీం,అమీర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం..



**ప్రజాపక్షం/ముధోల్:**మండల కేంద్రంలోని శ్రీలక్షర,రబీంద్ర పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణిత శాస్త్రం మోడల్ లను ప్రదర్శించారు.అనంతరం లక్షర,రబీంద్ర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుభాష్,అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ గారి స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ విద్యార్థులు గణితం పై ఎక్కువ మక్కువను పెంచుకొనివాలని సూచించారు.రామానుజన్ గణితాన్ని సులువుగా చేసే అనేన పద్ధతులను తెలియజేయడం పట్ల గనితాన్ని ఇష్టంగా చేసుకోవడంలో విద్యార్థులు ముందుకు వెళ్తున్నారని అన్నారు.మనిషి జీవితంలో ప్రాణవాయువు అయినటువంటి ఆక్సిజన్ ఎంత ముఖ్యమో అలాగే జీవితంలో గణితం అనేది కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం గణితాన్ని బోధించే పాఠశాలలోని ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునిలను శాలువతో ఘనంగా సన్మానించారు.పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు,వ్యాసరచన,క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది.సాయికుమార్,ఇంచార్జ మధుషిందే,ఉపాధ్యాయులు మహేందర్,సంతోష్,విద్యార్థినులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ విద్యానిలయంలో ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/కుంటాల :**విద్యార్థులకు చదువుతో పాటు ఆహార అలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ సంతోష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యా నిలయంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గొప్పతనాన్ని,ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.అనంతరం డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ..విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన కల్పించడానికి,వారిలో దాగి పున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఫుడ్ ఫెస్టివల్ ఒక అద్భుతమైన ఒక వేదికని ఆయన తెలిపారు.విద్యార్థులు తమ ఇంటి దగ్గర వండి తీసుకువచ్చిన పదార్థాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దంపు యాడ్ గురించి వినతి పత్రం సమర్పించిన కిసాన్ గల్లి వాసులు



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణానికి చెందిన కిసాన్ గల్లి వాసులు నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కి బైంసా పట్టణంలోని కమలాపూర్ గుట్టకు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీకి సంబంధించిన డంపు యాడ్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బైంసా పట్టణంలోని కమలాపూర్ గుట్టకు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీకి సంబంధించిన డంప్ యార్డ్ దాని వలన అక్కడికి వెళ్లే రైతులకి అలాగే అక్కడ ఉన్నటువంటి హనుమాన్ టెంపుల్ దర్శనానికి వస్తున్న ప్రజలకి చాలా ఇబ్బంది గురవుతున్నారు.వాటి చెత్త కాలుష్యము వలన క్యాన్సర్ కు గురి అవుతున్నారు.అదే విధంగా రైతులకి పంట నష్టం జరుగుతుంది కావునఈ ఉంప్ యార్డ్ ను ఇక్కడి నుంచి వేరే స్థలంలోకి మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ గల్లి సర్పంచ్ రాజా లింగు,ఉపసర్పంచ్ దిపోల్ల సాయినాథ్,అల్లకొండ సతీష్,బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము,బాబనోల్ల ఈరయ్య,సాయినాథ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారాలు

**ప్రజాపక్షం/తానూర్ :**మండలంలో కొత్తగా ఎన్నికైనా పంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకరాలతో సోమవారం గ్రామ సచివాలయాలు సందడిగా మారాయి.తానూర్ మండలంలోని 32 గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన నుంచి నూతన పాలక వర్గం బాధ్యతలు స్వీకరించింది.ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల చేతుల మీదుగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాన స్వీకారం కొనసాగింది.మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలలయంలో ఎంపీడీవో శ్రీధర్,నూతన సర్పంచ్ జాదవ్ సుగంధ బాయి మాధవ్ రావ్ పటేల్,ఉప సర్పంచ్ షైక్ ఫారుక్,వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాదవ్ జాలం సింగ్,గ్రామస్తులు,యువకులు,మహిళాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలం వ్యాప్తంగా 25 గ్రామ పంచాయతీలు ఉండగా సోమవారం రోజున ఆయా గ్రామాలలోని సర్పంచులు,ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు.అలాగే గ్రామాలలో లోకేశ్వరం సర్పంచ్ దార్వాడి కపిల్ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించేందుకు 15 లక్షల ప్రమాదా బీమా కల్పించేందుకు సొంత డబ్బులను వెచ్చించారు.అలాగే మండలంలోని ధర్మోర గ్రామ సర్పంచ్ మామిడి సంజీవరెడ్డి నెలకు కేవలం ఒక రూపాయి మాత్రమే గౌరవ వేతనం తీసుకుని మిగతా మొత్తాన్ని గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు.అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధికి దూసుకుపోతుందని గ్రామ ప్రజల గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో అహర్నిశలు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామ పరిపాలనకు పునరంకితం



**ప్రజాపక్షం/నేరడి-గొండ :**నేరడిగొండ మండలంలోని 32 గ్రామపంచాయతీల పరిధిలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఉప సర్ప ంచ్,వార్డ్ మెంబర్లు పరిపాలన సంబంధమైన పాలకవర్గాలు అట్టహాసంగా మండల వ్యాప్తంగా గ్రామ పరిపాలనకై ప్రమాణ స్వీకారం చే శారు..ఈ కార్యక్రమంలో ప్రజలు గ్రామస్తులు ప్ర భు త్వ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపి పాలనకై పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

## శరణు ఘోషతో మారుమోగిన తేజాపూర్

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామంలో అయ్యప స్వాముల శరణు ఘోషతో పల్లకి సేవ మారుమోగింది.పురవీధుల గుండా శరణు నామ స్వరంతో పిల్లాపాలతో డీజే చెప్పులతో భజన సంకీర్తనలతో అయ్యప్ప స్వాములు పళ్ళకి సేవను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వాములు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బడి పిల్లలకు బ్యాగుల వితరణ

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ నియోజయవర్గ కడెం మండలంలోని న్యూ ధర్మాజీపేట్ సర్పంచ్‌గా బాల సుమలత నరేష్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. అ నంతరం గ్రామంలోని గల ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేశారు.సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టాక విద్యార్థులకు బ్యాగులు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ,తను పదివిలో ఉన్నంత వరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని, గ్రామంలో సమస్యలు నెలకొన్న వాటిని తెలుసుకొని పరిష్కరిస్తానని తె లిపారు.ఈ ప్ర మాణ స్వీకార కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, పాఠశాలఉపాధ్యాయులు,గ్రామస్థులు పా ల్గొన్నారు.

## పెద్ద బెల్లాల్‌లో కొత్త పాలక వర్గం ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**కడెం మండంలోని పెద్ద బెల్లాల్ గ్రామ పంచాయతీలో సోమవారం నూతన పాలకవర్గం కొలువు దీరింది.సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యు ల ప్రమాణ స్వీకారం అనంతరం బాధ్యతలు చేపట్టి సర్పంచ్ ఈదుల తిరుపతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశా రు.గ్రామంలో అభివృద్ధి పనులు,పారిశుధ్యం,వీధి దీపాలు,తదితర వాటిపై పాలక వర్గం చర్చించారు.అంతకుముందు పాలక వర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజశేఖర్,ఉప సర్పంచ్ తక్కల్ల రమ్య రవి,వార్డు సభ్యులు తలారి రాజేందర్,బత్తుల వంశీ,వరలక్ష్మి, లాస్య, హన్నంతు,సరిత వెంకటేష్,నర్సయ్య, సంపత్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి నట్టల నివారణ కార్యక్రమం..

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండల వ్యాప్తంగా సమూహిక గొర్రెలు మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయా గ్రామాలలోని మేకలు గొర్రెల పెంపకపు రైతులు నేటి నుండి జనవరి రెండు వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిన్న వయసులో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/జైపూర్:**జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో రాజకీయ చరిత్రకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. యువత శక్తిని ప్రతిబింబిస్తూ రామగిరి రామన్న అతి చిన్న వయసులోనే సర్పంచ్ పీఠాన్ని అధిష్ఠించారు. సోమవారం ఆయన అధికారికంగా సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. సాధారణ ఎన్నికల్లో వ్యవస్థాగత అడ్డంకులు, ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొని ప్రత్యర్థులపై విజయం సాధించిన రామన్న సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టడం పెగడపల్లి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. యువతకు ఆదర్శంగా నిలుస్తూ మార్పు కోసం రాజకీయాల్లోకి రావాలన్న సంకల్పంతో రామన్న ఎన్నికల బరిలోకి దిగారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, గ్రామ అభివృద్ధిపై చూపిన దూరదృష్టి ఆయన విజయానికి ప్రధాన కారణాలయ్యాయి. ఇది తన వ్యక్తిగత విజయం కాదని పెగడపల్లి గ్రామ ప్రజల గెలుపు అని ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రామన్న పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యాలని నూతన సర్పంచ్ స్పష్టం చేశారు. రామగిరి రామన్న విజయంతో పెగడపల్లి గ్రామంలో నూతన ఆశలు చిగురించాయి. యువ నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు గ్రామానికి సరికొత్త దిశ చూపనుందని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# కాకా వెంకటస్వామికి ఘన నివాళులు



**ప్రజాపక్షం/కాసిపేట:**తెలంగాణ ఉద్యమనేత, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి (కాకా) 11వ వర్ధంతి వేడుకలు మందమర్రి ఏరియా కాసిపేట 1 ఇంక్లైన్ గనిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు బన్న లక్ష్మ న్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. కార్మిక హక్కుల సాధనకై అహర్నిశలు పోరాడిన మహనీయుడు కాకా అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణలో కాకా అందరికంటే ముందుండేవారని గుర్తు చేశారు. పదవి విరమణ అనంతరం కార్మికులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ విధానాన్ని రూపొందించిన మహనీయుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ, సోగాల కన్నయ్య, పార్వతి సురేష్, వర్ధమల్ల రాజేందర్, మహేష్, పాషా, జంజీరాల రంజిత్, సపాట్ అశోక్, సానిగారపు గణేష్, చౌడ లింగన్న, దుర్గం వెంకటేష్, పాల్గొన్నారు.

### పేదల పెన్నిధి కాకా వెంకటస్వామి వర్ధంతి

మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమనేత జి.వెంకటస్వామి (కాకా) 11వ వర్ధంతి వేడుకలు కాసిపేట గ్రామపంచాయతీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన సర్పంచ్ నీల రాంచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపర్తి శ్రీనివాస్, బన్న లక్ష్మ న్ దాస్ మాట్లాడుతూ కాకా కాసిపేట అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు సామల లక్ష్మ న్, మేడ సమ్మయ్య, నస్పూరినర్సింగం,గోదార్లశంకర్,రాజలింగు, కరీం సు మన్, భూక్య రామ్ చందర్, వెంకటేష్, రాజేశం పాల్గొన్నా రు.

## దాగం మల్లేష్‌కు సన్మానం



**ప్రజాపక్షం / కాసిపేట:**కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన దాగం మల్లేష్‌ను సోమవారం కాసిపేట గనిపై కార్మిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఎఐటియుసి పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఆదివారం బెల్లంపల్లిలోని గంగారాం భవన్‌లో జరిగిన సమావేశంలో మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎఐటియుసి, టిబిజికెఎస్, ఐఎన్‌టియుసి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారంలో మల్లేష్ మరింత క్రియాశీల పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు రాజేందర్, పార్వతి సురేష్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు రంజిత్, అశోక్, గణేష్, బన్న లక్ష్మ ణ్ దాస్, బియ్యాల రాజన్న, పార్వతి శ్రీధర్, చౌడ లింగన్న, వెంకటేష్, బైరి శంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జక్కు సుష్మా భూమేష్ భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో నూతన పాలకవర్గం సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టింది. ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆయా గ్రామాల్లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ సర్పంచ్‌గా జక్కు సుష్మా భూమేష్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పట్టణ ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైశ్య భవన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో భారీ మెజారిటీ అందించిన ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ సహకారంతో రానున్న ఐదేళ్లలో పొనకల్ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని సుష్మా భూమేష్ హామీ ఇచ్చారు. గతంలో కంటే మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు పిల్లి మల్లయ్య, జాజాల శ్రీలత ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మండల మహా పూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలో గల అయ్యప్ప ఆలయంలో ఈనెల 27 శనివారం రోజు ఘనంగా నిర్వహించే అయ్యప్ప మండల మహా పూజ మహోత్సవంకు రావాలని స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు,ఈ సందర్భంగా గురుస్వామి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ అయ్యప్ప ఆలయా అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేతో విన్నవించారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు అడిదెల రాజన్న గురు స్వామి,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కోత్తపల్లి సురేష్ కుమార్,సభ్యులు కమటం రవి,శెట్టి శ్యామ్ మెహన్,సింగు రవి,సంతోష్ రెడ్డి,భీమనాతి నరేష్,ఐలయ్య,తోట భీమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు..

**ప్రజాపక్షం/తానూర్:**మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు.గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసినన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత మేళా ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది.సంక్లిష్టమైన గణిత సూత్రాలను సులభంగా అర్థం చేసుకునేలా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు సందర్శకులను మెప్పించాయి.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్మయి,డైరెక్టర్లు పి.అరవింద్ రెడ్డి,జి.అవినాష్,జైపాల్ రెడ్డి,మాట్లాడుతూ..విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలని,నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు.

## గణిత మేధావికి ఘన నివాళి..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రమానుజన్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ప్రిన్సిపాల్ ఆనందం తెలిపారు.రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రమానుజన్ గణిత శాస్త్రం లో అనేక క్లిష్టమైన సమస్యలు పరిష్కరించడంలో విశేష కృషి చేశారని,విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని గణితం లో ప్రతిభ కనబరచాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల గణిత అధ్యాపకురాలు సరిత ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్యాతం సంతోష్ రెడ్డి,కళాశాల అధ్యాపకులు దేవీ,హమీద్, మోహన్,నాగరాజు,శ్రీనివాస్,నాజ్నీన్,రామేష్,రఘువీర్,బాపు,జా కబ్,సుభాష్,మంజూర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## 17 రోజుల పసికందుకు రక్తకణాలు అందజేత



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రిలో 17 రోజుల పసికందుకు ఎ పాజిటివ్ రక్తకణాలు అవసరం కావడంతో మల్యాల రాజయ్య చారిటబుల్ ట్రస్టు ముందుకు వచ్చి సోమవారం రక్తకణాలు అందజేసింది. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రిలో మౌనిక అనే మహిళ 17రోజుల కిందట ప్రసవించగా పసికందుకు రక్తకణాలు తగ్గిపోవడంతో మల్యాల రాజయ్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మల్యాల శ్రీపతిని సందర్శించడంతోవెంటనే పంచకోటి షన్ముకచారి ద్వారా పసికందుకు అవసరమైన ఎ పాజిటివ్ రక్తకణాలను సేకరించి పసికందు బంధువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంద్రకోట రాజేశ్, మార్కో రాజా తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం /రెబ్బెన :**రెబ్బెన మండలంలోని రాజారం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా పూదరి లక్ష్మి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, కార్యదర్శి సౌమ్య అధ్యక్షతన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌గా ఎరువోతుల శ్రీధర్, వార్డు సభ్యులు సంధ్యారాణి, వనిత, వెంకటేష్, రాజ్ కుమార్, మారుమెకం అనూష, జాడి లక్ష్మి , ఆవుల సాగర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**కాసిపేట :**కాసిపేట మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం 10 గంటలకు ఆయా గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన అభ్యర్థులు పెరుక మల్లేష్, కల్వల శరత్ కుమార్ ఆయా పంచాయతీల్లో తొలుత సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**రెబ్బెన :**రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఒడ్డెటి శైలజ భీమేష్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జక్కులపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం ఉపసర్పంచ్ దుర్గం దేవాజి, వార్డు సభ్యులు బోలిశెట్టి రజిత, నాయిని మల్లేష్, మసకు తిరుపతి, గజరెడ్డి సౌందర్య, కొండగుర్ల కొండయ్య, అల్లుయ్ దేవి ప్రమాణ స్వీకారం చేశారు.



**రెబ్బెన:**రెబ్బెన మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా మాదాసు రవీందర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ నారాయణపూర్ ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉంటానని, గ్రామంలోని ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వారిలో ఉప సర్పంచ్ నంది జగదీష్, వార్డు సభ్యులు గజ్జల సుదర్శన్, దుర్గం హరీష్, బుగ్గ రాజేశ్వర్, జక్కుల వెంకటేష్, వేమునూరు శ్రీదేవి, వేమునూరు నిరోషా, పల్లె శ్రీనివాస్, ముద్దం సుశీల, రాంటేంకి సుందర ఉన్నారు.



**రెబ్బెన:**రెబ్బెన మండలంలోని కిష్టాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా పుప్పిరెడ్డి స్వప్న సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన వారిలో ఉపసర్పంచ్ గోలేటి చరణ్ కుమార్, వార్డు సభ్యులు జూమిడీ పావని, తాళ్ల పెల్లి శివరామ్, సునార్కర్ పూలబాయ్, చపిడి అనసూర్య, సునార్కర్ సురేష్, అల్లూరి సువర్ణ, గోమాస శ్రీకాంత్ ఉన్నారు.



**కోటపల్లి:**మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగింది. మండలంలోని శేట్ పల్లి గ్రామ సర్పంచ్‌గా యువకుడు మంత్రి గోపికృష్ణ అధికారుల సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని మంత్రి సహాయంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



**తిర్యాణి :**తిర్యాణి మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, 222 మంది వార్డు సభ్యులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓ మల్లేష్, తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరిగాయి. నూతన పాలకవర్గ సభ్యులను అధికారులు, ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచులు తొలి సమావేశం నిర్వహించి గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చుంచు శ్రీనివాస్, మడావి గుణవంత్ రావు, తోట లచ్చన్న, అట్టెం సుమన్, పోలస రమేష్ పాల్గొన్నారు.



**పెంచికలపేట్ :**పెంచికలపేట్ మండలంలోని పన్నెండు గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెంచికలపేట్ సర్పంచ్‌గా షేక్ ఉస్మాన్, అగర్ గూడ సర్పంచ్‌గా అల్లూరి రాజేశ్వరి, ఎల్లూర్ సర్పంచ్‌గా చప్పిడి రవి, ఎలకపల్లి సర్పంచ్‌గా భక్తు రాంచందర్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొండపల్లి సర్పంచ్ అన్నం రుక్మబాయి, కమ్మర్ గాం సర్పంచ్ కొంద్రా సులోచన, మొరళిగూడ సర్పంచ్ పోర్తెటి వెంకటేష్, చేడ్వాయి సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, దరోగపల్లి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి, బొంబాయిగూడ సర్పంచ్ పొట్టె ఉమాదేవి, పోతేపల్లి సర్పంచ్ దుర్గం పోషన్న, లోడ్పల్లి సర్పంచ్ జాజిమొగ్గ సుజాత అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఎలకపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్ తన ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ గ్రామంలో ఆడబిడ్డ జన్మిస్తే 5,116 రూపాయలు అందిస్తానన్న హామీపై తొలి సంతకం చేసి చెక్కును అందజేశారు. అదేవిధంగా అగర్ గూడ సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి ఆడబిడ్డ పుడితే 2,016 రూపాయలు అందిస్తామని ప్రకటించి నగదు, వస్త్రాలు అందజేశారు.



**నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలకేంద్రం(బంజపల్లి) సర్పంపగా ఏలే సుగుణమ్మ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తన పంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామసర్పంచుగా గెలిపించుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని, గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు కాలనీలలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్, పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



**కమ్మర్‌పల్లి:**కమ్మర్‌పల్లి గ్రామసర్పంచ్‌గా కొత్తపల్లి హారిక అశోక్‌ను ఉపసర్పంచ్‌గా అశోక్, వార్డు సభ్యులతో సోమవారం ఎంపిడిఒ రాజశ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించిన హారికను ఉపసర్పంచ్ అశోక్‌ను అభినందించారు. ఎన్నికల తర్వాత అభివృద్ధే లక్ష్యంగా సాగాలని వార్డు మెంబర్లు పార్టీలను మరచి కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాజమున, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్, భలేరావు రాజేశ్వర్, మాజీ ఎంపీపీ లోనపు గౌతమి సుమన్, గ్రామశాఖ అధ్యక్షులు కోరెటికంటి నరేంద ర , మాజీ ఎంపిటిసిమైలారం సుధాకర్, బాల్కొండ మైనార్టీ సెల్ అధ్యక్షులు హైమద్, మల్యాల సుభాష్‌గౌడ్, తీగల హరీష్, మైలారం మధుకర్, బద్దం రాజేశ్వర్, బద్దం రాజశేఖర్, కొత్తపల్లి రఘు, మైలారం బాలు, లోలపు సురేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.




**ఖానాపూర్:**ఖానాపూర్ మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయతీల్లో సోమవారం నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాలకవర్గాల చే ప్రమాణస్వీకరాలు విజయవంతంగా ముగిశాయి.స్పెషల్ ఆఫీసర్ల పాలన ముగిసినందున ఈ పాలక వర్గాలు గ్రామాలను అభివృద్ధి చేస్తారని ప్రజలు భారీగానే ఆశలు పెట్టుకున్నారు.కేంద్రం,రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ఉపాధి హామీ పథకం,వీధి దీపాలు,మంచి నీరు,పన్నులు,పారిశుధ్య పనులు,పంచాయతీ కార్మికులు జీతాలు,ఇప్పటివరకు ఖర్చుల వివరాలు,పెండింగ్ పనులు వివరాలతో కూడిన బాధ్యతలను,సెక్రటరీలు,ప్రత్యేక అధికారులు ఆయాన గ్రామాల సర్పంచ్‌లకు అప్పగించారు.నిధులు పెండింగ్ లో ఉన్నచో ప్రతీ పంచాయతీల అదనపు ఆదాయం సమకూర్చుకోవాలని పాలక వర్గాల ఆలోచిస్తున్నాయి.ఈ నేపథ్యంలో సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ అధ్యక్షతన ఉప సర్పంచ్,వార్డు సభ్యులతో ప్రత్యేకంగా తొలి సమావేశం ఏర్పాటు చేశారు.పనులు,గ్రామాల అభివృద్ధి గూర్చిన చర్చలు ఇందులో ప్రధానవకాశం,ఏది ఏమైనా కొత్త పాలక వర్గాలతో గ్రామ పంచాయతీలు కళకళలాడుతున్నాయి.

## సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**కరీంనగర్‌లోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రాజ్ కుమార్, దేవదానం హాజరయ్యారు. కార్యక్రమాన్ని లీనా ప్రియదర్శిని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గణిత అధ్యాపకులు రాజేష్, ఎంఎస్‌సి(గణితం), గోల్డ్ మెడలిస్ట్ పాల్గొని గణితానికి ఉన్న ప్రాముఖ్యతను దైనందిన జీవితంలో పోటీపరీక్షల్లో గణిత ప్రాధాన్యత వివరించారు. ఈ సంధర్భంగా అన్ని తరగతుల విద్యార్థులు తయారుచేసిన గణిత మాడ్యూల్స్, మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఐకనెక్ట్ ఆప్టికల్స్ వారి సహకారంతో విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి ఆత్మవిశ్వాసం పెరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.



**కరీంనగర్‌టౌన్:**నగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి మ్యాథమెటిక్స్‌పై క్లుప్తంగా వివరించారు. పాఠశాల కరెస్పాండెంట్ డా.బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ అనేది ఒక సబ్జెక్ట్‌గా కాదని, మన జీవితంలో ఒక భాగమని పేర్కొన్నారు. మ్యాథమెటిక్స్ లేకపోతే జీవన గమనం లేదన్నారు. ప్రతి అంశంలోనూ మ్యాథమెటిక్స్ ఇమిడి ఉంటుందని వివరించారు. శ్రీనివాస రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో విద్యార్థులను నిల్చోబెట్టి విద్యార్థులకు ఈ నెంబర్‌పై క్లుప్తంగా అవగాహన కల్పించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. పాఠశాలలో గణిత ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.